


**March / మార్చి** **2010**

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | రోష్ కొదేష్ 17 నెల పొడుపు | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | 31 | | | |
| | | | | | | |

**April / ఏప్రియల్** **2010**

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | రోష్ కొదేష్ 15 నెల పొడుపు | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | అబీబ్ 14 29 పెసాక్ – పస్కా | అబీబ్ 15 30 అతి పరిశుద్ధ దినము | |
| | | | | | | |

## బైబిలు (ఆధారిత క్యాలెండర్)

రోజు (దినము)

ఆది కాండము 1వ అధ్యాయంలో 14-18 వచనాలు ఈ విధంగా చెప్తున్నాయి. "మరియు ఎలోహీం పగటిని రాత్రిని వేరు పరుచునట్లు ఆకాశవిశాలమందు జ్యోతులు కలుగును గాకనియు, అవి సూచనలను, కాలమును దిన సంవత్సరములను సూచించుటకై యుండుగాకనియు, భూమి మీద వెలుగిచ్చుటకు అవి ఆకాశమందు జ్యోతులై యుండుగాకనియు పలికెను. ఆ ప్రకారమే ఆ అయెను ఎలోహీం ఆ రెండు గొప్ప జ్యోతులను అనగా పగటిని పలుటకు పెద్ద జ్యోతిని రాత్రిని ఏలుటకు చిన్న జ్యోతిని నక్షత్రములను చేసెను. భూమి మీద వెలుగునిచ్చుటకు పగటిని రాత్రిని ఏలుటకును వెలుగు చీకటిని వేరుపరుచుటకును ఎలోహీం ఆకాశ విశాల మందు వాటినుంచెను. అది మంచిదని ఎలోహీం చూచెను" రాత్రిని పగలును ఏలుటకు ఆకాశ నక్షత్రముల యొక్క వెలుగు ఒక కారణమై యున్నది పగలంతటిని ఏలుటకు సూర్యుడు, మరియు ఎప్పుడైతే చంద్రుడు లేదా నక్షత్రాలు వెలుగు ప్రకాశిస్తుందో అప్పుడు పగటిని ఏలుతున్న సూర్యుడు మరుగున పడతాడు మరియు రాత్రిని తక్కువ కాంతి ఏలడం ప్రారంభిస్తుంది. నెహెమ్యా 4:21,22 వచనాలు తెలియజేస్తున్నదేమిటండే యరూషలేములోని ప్రజలు ఆకాశములోని నక్షత్రములను వారు చూసి ఆ సమయం రాత్రి ప్రారంభమైనదని నిర్ధారించుకున్నారు. "మనము చదువుదాం."

"ఆ ప్రకారమే మేము పనియందు ప్రయాసపడితిమి సగము మంది ఉదయము మొదలుకొని నక్షత్రములు అగుపడు వరకూ ఈటెలు పట్టుకొనిరి. మరియు ఆకాలమందు నేను జనులతో ప్రతివాడు తన పనివానితో కూడా యరూషలేములో బస చేయవలెను అప్పుడు వారు రాత్రి మాకు కాపుగా నుందురు. పగలు పని చేయుదురని చెప్పితిని" నెహెమ్యా 4:21,22 అందువలన యరూషలేము యొక్క పనివారు పగలు పనిచేసి రాత్రివారు కావలి కాయుచుండిరి. (ఎప్పుడైతే నక్షత్రాలు వారికి అగుపడెనో) యిర్మియా 31:35 ఈ విధంగా చెప్తోంది." పగటి వెలుగుకై సూర్యుణ్ణి, రాత్రి వెలుగుకై చంద్ర, నక్షత్రములను నియమించువాడును దాని తరంగములు ఘోషించునట్లు సముద్రములను రేపు వాడునగు "యవే" ఆ మాట సెలవిచ్చుచున్నాడు. సైన్యములకదిపతియగు "యవే" అని ఆయనకు పేరు. అలాగే చంద్రుడు, నక్షత్రాలు తిరిగి కనబడేంతవరకూ రాత్రి అగుపడదు.

బైబిలులో సాధికారంగా పగలు రాత్రి భాగముతో ప్రారంభమాయెను. వెలుగు భాగముతో కాదు ఆది కాండము 1వ అధ్యాయంలో నుండి ఈ విషయాన్ని (పునశ్చరణకు) పదేపదేగా చెప్తోంది. సాయంత్రము ఉదయము కలుగగా ఒక దినమాయెను. అదే ప్రకారం రెండోరోజు... మిగిలినవి. నెహెమ్యా 13:19లో మనం చూస్తే ఎప్పుడైతే చీకటి పడటం ప్రారంభవుతుందో అప్పుడు "సబ్బాతు" దినము ప్రారంభమవుతుంది. ద్వితీయోప దేశకాండము. 19:15 చెప్తోంది. ఏ విధమైన విషయాన్నైనా రెండు లేదా మూడు సాక్ష్యాలతో న్యాయ సంబంధమైన చర్యగా నిర్ధారించును. ఇది యవే యొక్క ధర్మశాస్త్రము నుండి వచ్చెను. గనుక ఆకాశంలో రెండు లేదా మూడు జ్యోతుల సాక్ష్యముతో నూతన దినము ప్రారంభమగునని సూచనమగును.

PDF Created with deskPDF PDF Writer - Trial :: http://www.docudesk.com